


# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

https: epaper.prabhathasamacharam.com

గురువారం

15 జనవరి 2026

13 పేజీలు


# సకల సిరుల.. సంక్రాంతి

- సంక్రాంతి వచ్చింది.. సందడి తెచ్చింది
- ఊరూరా ఆకట్టుకున్న భోగి మంటలు
- రంగులమయమైన వాకిళ్లు
- మార్కెట్‌లో సంక్రాంతి సందడి
- గాలిపటాలు, రంగుల విక్రయాలు
- నేడు సరదాల సంక్రాంతి



తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతూ... ఆధునిక హంగులను సైతం సదాచారం వైపు నడిపించే పండుగ సంక్రాంతి. 'క్రాంతి' అంటే వెలుగు. 'సంక్రాంతి' అంటే కొత్తదైన వెలుగు. మన జీవితాల్లో కొత్త వెలుగు నిండాలని కోరుకుంటూ చేసుకొనే సమష్టి ఆరాధన సంక్రాంతి. అందుకే పండుగల్లో ఇది అగ్ర తాంబూలాన్ని అందుకుంది. సంక్రాంతి అంటే భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పేరుతో నాలుగు రోజుల ఆటవిడుపు కాదు. జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సామాజిక పర్వదినం. రంగవల్లులు, గొబ్బెమ్మలు, రేగు పండ్లు, బసవన్నలు, హరిదాసులు, పిండివంటలు, కొత్త బియ్యం, కోడి పందేలు, పతంగులు, చెరుకు గడలు, భోగి మంటలు, తర్పణాలు, ఆత్మీయమైన పలకరింపులు, అనుబంధాల సరదాలు, ఆచార వ్యవహారాలు... వీటన్నిటి సమాహారం సంక్రాంతి. మనిషికి జీవితాన్ని, అస్థిత్వాన్ని ఇచ్చిన పూర్వీకులను సంస్మరించుకుంటూ తర్పణాలు ఇవ్వడం, దానాలు చేయడం సంక్రాంతి విధి.




# మున్సిపల్ రిజర్వేషన్లు

- క్లారిటీ వచ్చే వరకు ఆశావహులకు తప్పని ఎదురుచూపులు
- జనాభా ప్రాతిపదికన కసరత్తు పూర్తి
- ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న నేతలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. అయితే రిజర్వేషన్ల ప్రక్రియ ఎప్పుడు కొలిక్కి వస్తుందా అని ఎదురుచూస్తున్న నేతలకు నిరాశే ఎదురవుతోంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను అధికారులు పండగ తర్వాతే చేపట్టే అవకాశం ఉంది. వార్డుల వారీగా జనాభా లెక్కలు, ఓటర్ల జాబితా సిద్ధం చేసిన యంత్రాంగం.. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ కోసం వేచిచూస్తోంది. పండగ ముగిసిన వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి, జనవరి నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ ఇచ్చే దిశగా కసరత్తు జరుగుతోంది. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయా? రావా? అన్న టెన్షన్‌లో ఆశావాహులు ఉండగా, తమ వార్డులు ఎక్కడ చేజారిపోతాయోనన్న భయం సిట్టింగ్‌లో మొదలైంది.

## పెళ్లింట విషాదం



- పండుగ పూట చావుకేకలు..
- బైక్ అదుపుతప్పినప్రమాదంలో మామ, అల్లుడు దుర్మరణం..
- రెండు కుటుంబాల్లో విషాదం
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో ఘటన-2






# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పూర్తయిన సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం
- రేపు ప్రారంభించనున్న సీఎం
- కలెక్టర్, ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు
- కొరటా-చనాఖా నుంచి నీటి విడుదల
- రేపు జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల16న నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మల్ జిల్లాలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజీని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఆదిలాబాద్‌లో కొరటా-చనాఖా బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయనున్నారు. సీఎం ఉదయం హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో నేరుగా భోరజ్ మండలం హత్తిఘాట్ వద్దకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు భారీ జనసమీకరణ చేస్తున్నారు.



## 'ప్రైవేటు' నిర్లక్ష్యం.. ఖరీదైన ప్రాణాలు..!

- మంచిర్యాల జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రిలో ఇద్దరు మృతి
- వైద్యం వికటించి వ్యక్తి మృతి
- మరో ఆస్పత్రిలో గర్భస్థ శిశువు
- న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన
- ఇద్దరు వైద్యులపై కేసు నమోదు చేసిన పోలీసులు



### అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా

# ప్రభుత్వం పని చేస్తుంది

- మంత్రి గడ్డం వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్
- క్యాతనపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు

**రామకృష్ణాపూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వార్డులలో నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లను వేరే ప్రదేశాలకు మార్చేలా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అమృత్ పథకం క్రింద క్యాతనపల్లి మున్సిపాలిటీకి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకంలో చేపట్టిన పనులు దాదాపు 50 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన తాగునీటి అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.

**లబ్ధిదారులకు పెన్షన్లు..**

గత 10 సంవత్సరాల కాలంలో అందని రేషన్ కార్డులను ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అందించడం జరిగిందని, వచ్చే నెల నుంచి అర్హత గల లబ్ధిదారులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీటితోపాటు డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే పనులకు వినియోగిస్తామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 6వ వార్డు భగత్ సింగ్‌నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 87 లక్షల 58 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 21వ వార్డులో జెండా సమీపంలోని మెయిన్ రోడ్డులో 20 లక్షల రూపాయల నగరాభివృద్ధి నితులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 17వ వార్డులో రాజీవ్ చౌక్ వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణం, 20 వ వార్డు శ్రీనివాస నగర్ -- ప్రగతి నగర్ జంక్షన్ వద్ద 38 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.

**నిర్మాణ పనులకు భూమి పూజ...**

3వ వార్డు ఇందిరానగర్‌లో పోచమ్మ ఆలయం వద్ద 22 లక్షల 50 వేల రూపాయలు, 10వ వార్డు రిటైర్మెంట్ కాలనీ బోర్డు వద్ద 1 కోటి 24 లక్షల రూపాయలు, 11వ వార్డు లో గల సబ్‌స్టేషన్ వెనుక భాగంలో 28 లక్షల 36 వేల రూపాయలు, 15వ వార్డులోని అరుమల్ల పోచం రోడ్డులో 42 లక్షల 60 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ



పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. 18వ వార్డు ఠాగూర్ స్టేడియం పార్క్ వద్ద 15 లక్షల రూపాయలు, 19వ వార్డు అబ్రహాం నగర్ బోర్డు వద్ద 15 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ప్రజల సౌకర్యార్థం 57 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో రహదారులు- భవనాలు (ఎలక్ట్రికల్) శాఖ ద్వారా ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భైంసా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- మహాదేవ్ చెరువు ఆధునీకరణకు రూ.2.14కోట్లు
- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పవార్ పటేల్

**ముథోల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలోని వివిధ కాలనీల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు యూ.ఐ.డి.ఎఫ్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ సహకారంతో మొత్తం రూ.28 కోట్ల నిధులు విడుదలైనట్టు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నిధులతో పట్టణ వ్యాప్తంగా తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, నీటి ట్యాంకుల నిర్మాణం ద్వారా ప్రతి కాలనీకి నిరంతర తాగునీటి సరఫరా



అందించనున్నట్లు వివరించారు. అదే విధంగా అమృత్ మహోత్సవ్ పథకం ద్వారా రూ.2 కోట్ల 14 లక్షల నిధులతో షేరకట్ట మహాదేవ్ మందిర్ చెరువును ఆధునికీకరించనున్నట్లు తెలిపారు. చెరువులోకి మురికి నీరు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, మహాదేవ్ మందిరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పండగ పూట విషాదం

### బైక్ ప్రమాదంలో మామా అల్లుళ్ల మృతి

### బెజ్జూర్ మండలంలో ఘటన

**బెజ్జూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో బుధవారం పండగ వేళ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మటన్ కొనుగోలు కోసం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మామ, అల్లుడు ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలం కుంటల మానేపల్లి గ్రామానికి చెందిన బోర్కుట శంకర్ (50), కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన డోంగ్రే రాజశేఖర్ (22) మృతి చెందారు. డోంగ్రే రాజశేఖర్ సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం సాయంత్రం బెజ్జూర్ మండలం దుబ్బగూడం గ్రామంలోని అత్తగారింటికి వచ్చాడు. బుధవారం ఉదయం మామ బోర్కుట శంకర్, అల్లుడు డోంగ్రే రాజశేఖర్ ఇద్దరూ కలిసి బెజ్జూర్ మండలంలోని మార్తిడి గ్రామానికి మటన్ కొనుగోలు కోసం వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి దుబ్బగూడం వైపు వెళ్తున్న సమయంలో కుంటల మానేపల్లి బ్రిడ్జి వద్ద బైక్ అదుపుతప్పి వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

**రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం...**

ఈ ప్రమాదంలో అల్లుడు రాజశేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా, మామ శంకర్ తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయనను వెంటనే కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సంఘటన స్థలాన్ని కౌటాల సీఐ సంతోష్, ఏఎస్ఐ మోహన్ నాయక్ సందర్శించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైలు నుంచి పడి ఒకరి మృతి

**బెల్లంపల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

తాండూర్ మండలం రేచినిరోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. 45 ఏళ్ల యువకుడు రైల్వేట్రాక్ పక్కన తీవ్రమైన గాయాలతో పడివున్నాడు. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డు లభించలేదని, ఎరుపు రంగు బనియన్, ఆకుపచ్చ రంగు ప్యాంట్ ధరించి ఉన్నటు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలిసిన వారు 8712658601, 9849198382 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



### నార్కోటిక్ జాగిలంతో

# పోలీసుల తనిఖీలు

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నార్కోటిక్ జాగిలం రోమాతో కలిసి మత్తు పదార్థాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా శాంతినగర్, బొక్కలగూడ కల్లు దుకాణాలు, గౌరమ్మబట్టి, కుమ్మరివాడ ప్రాంతాల్లో గంజాయి తదితర మాదకద్రవ్యాల కోసం తనిఖీ చేపట్టారు. అదేవిధంగా గాంధీ పార్క్, ఏరోడ్రం ప్రాంతం, సత్నాల బస్టాండ్ పరిసరాలు మరియు హోటళ్లలో మత్తు పదార్థాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగించనున్నట్లు పోలీసులు తెలిపారు.



# 108 అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

**తిర్యాణి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తిర్యాణి మండలంలోని గుడి పేట గ్రామానికి చెందిన పర్చకి శకుంతల పురిటి నొప్పులతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సిబ్బంది ఆమెను తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డా ఇద్దరూ క్షేమంగా ఉన్నారని పైలెట్ దినేష్, ఈఎంటి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు 108 సిబ్బందిని అభినందించారు.



# సీఎం పర్యటనలో ఎలాంటి అవాంతరాలు తలెత్తవద్దు





- జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు
- జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సభ
- లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగొద్దు
- నిర్మల్ జిల్లాలో సభా ఏర్పాట్ల పరిశీలన

**నిర్మల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

సీఎం పర్యటనలో ఎలాంటి అవాంతరాలు తలెత్తవద్దని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జనవరి 16న జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేదిక, వీఐపీ గ్యాలరీ, సభకు వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్ నిర్మాణం, ప్రారంభోత్సవ వేదిక, భద్రతా ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. బ్యారేజీ గేట్ల పనితీరును స్వయంగా పరిశీలించిన మంత్రి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీతో ఈ ప్రాంత రైతాంగ కల సాకారం కాబోతోంది. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో అత్యంత అట్టహాసంగా నిర్వహించాలి. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా వ్యవసాయ రంగానికి ఈ బ్యారేజీ వెన్నెముకగా నిలుస్తుందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారిగా నిర్మల్ జిల్లాకు ముఖ్యమంత్రి హొదాలో వస్తున్నందున పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సదర్‌మాట్ బ్యారేజ్ వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాట్లను అడిగి తెలుసు కున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల పార్కింగ్ స్థలాలను ఎస్పీ జానకి షర్మిల మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఎమ్మెల్యే , డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, కాంగ్రెస్ నేతలు ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాల చారి, ఆదిలాబాద్, కుమ్రం భీం– ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, శ్రీహరి రావు, శ్యాంనాయక్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ



**జైనూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అమలు చేసున్న షాదీముబారక్, కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ కొడప ప్రకాష్ అధ్యక్షతన బుధవారం జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాదీముబారక్, కల్యాణ లక్ష్మి పథకం పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అమలు చేశారని చెప్పారు. ఈ పథకం పేదలకు ఎంతో లాభదాయకంగా ఉందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం దీన్ని కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. అంతకు ముందు మండలంలోని పొలాస, కాలేజీగూడ, జైనూర్ నుంచి సుమారు 50 మంది ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి కోవ లక్ష్మి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామీణ ప్రాంత నాయకులను గుర్తిస్తుం దని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన కాంట్రాక్టర్, సమాజ సేవకుడు సదర్ ఫాజిల్ బియాబాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. జామ్నిలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకుడి తల్లి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతి యాజ్‌లాల మాజీ జిల్లా గ్రంథలయ సంస్థ చైరన్ కనక యాదవ్‌రావ్, మాజీ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మర్సుకోల సరస్వతి, సీనియర్ నాయకుడు మేస్రాం అంబాజీ, ఎంపీటీసీల ఫోరం మాజీ చైర్మన్ కుంర భగ్వంత్‌రావ్, మాజీ జడ్పీటీసీ అడె లక్యానాయక్ మాజీ మార్కెట్ డైరెక్టర్ గాడాం లక్ష్మణ్, సర్పంచ్‌లు మడావి కౌసల్యబాయి, మడావి మనోహర్, మడావి సోంబాయి, కుంర భీంరావ్, భావరావ్, మాజీ సర్పంచ్‌లు మడావి భీంరావ్, మడావి నాగోరావ్, ఆత్రం జాలీంషా, ఉప సర్పంచ్ డింద్రే సమాధాన్, నాయకులు ముండె సతీష్, కెంద్రే విశాల్, కరాడ్ ఉద్దవ్, సోనకాంబ్లే విశ్వనాథ్, కాంబ్లే బబ్రువాన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన సాంగ్వి సర్పంచ్, ఉపసర్పంచ్

**ఉట్నూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గాదిగూడ మండలంలోని సాంగ్వి గ్రామ పంచాయతీ సర్పంచ్ మడావి సరస్వతి, ఉపసర్పంచ్ కొడప సంతోష్ శుక్రవారం కుమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి సుగుణక్క ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుగుణక్క మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. గ్రామ పంచాయతీల నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. సాంగ్వి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన సరస్వతి, సంతోష్ మాట్లాడుతూ సుగుణక్క నాయకత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వ పాలనపై విశ్వాసంతోనే కాంగ్రెస్‌లో చేరామని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పార్టీతో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**బోథ్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామస్తులు ఎంపీ నగేశ్‌ను బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ఎంపీతో విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని గ్రామస్తులకు ఎంపీ హామీ ఇచ్చారు. నాయకులు అనసూయ, స్వామి తదితరులున్నారు.



## చైనా మాంజా విక్రయిస్తున్న ఒకరిపై కేసు

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

చైనా మాంజా విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్‌టూ టౌన్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాంసి బస్టాండ్ ఏరియా వద్ద అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి వద్ద దాదాపు 8,000 విలువచేసే రెండు చైనా మంజా, చరకాలు, 14 ప్యాకెట్ల చైనా మాంజా లభ్యమైనట్టు అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. చైనా మాంజా వల్ల పక్షులకు ప్రజలకు ప్రాణహాని కలిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు చైనామంజాను వినియోగించవద్దని సూచించారు.

## అన్నపూర్ణ అయ్యప్ప క్షేత్రంలో మకరజ్యోతి దర్శనం

### అభిషేక పూజలో ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ప్రత్యేక పూజలు





**లోకేశ్వరం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలోని అన్నపూర్ణ అయ్యప్ప క్షేత్రంలో మకర జ్యోతి దర్శన వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ముధోల్ ఎమ్మెల్యే రామరావ్ పటేల్ స్వామి వారికి అభిషేకం చేశారు. స్వాముల పాటలతో అశేష జనం మధ్య ఆలయ పరిసర ప్రాంతం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఇచ్చిన మాట ప్రకారం ఆలయానికి సిసి రోడు నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి సాయినాథ్ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆలయంలో మకర జ్యోతిని దర్శించుకోవడంతో శబరిమలైలో జ్యోతి దర్శనాన్ని భక్తులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె లోగిళ్లలో సంక్రాంతి సందడి

■ నేడు సంక్రాంతి పర్వదినం ■ పిండి వంటల ఘుమఘుమలు ■ ఇంటింటా రంగవల్లుల శోభ



**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

రంగ వల్లులు, గొబ్బెమ్మలు.. గాలి పటాలు.. నోరూరించే పిండి వంటల ఘుమఘుమలు.. హరిదాసు పాటలు.. బసవన్న ఆటలతో పల్లెలో సంక్రాంతి సందడి నెలకొన్నది. సెలవులు రావడంతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. సంక్రాంతి సంబరాలు చేసుకునేందుకు అందరూ సిద్దమవుతున్నారు. పల్లె, పట్టణ వీధులకు కొత్త సంబరాలను తెచ్చే సంక్రాంతి పండగ రానేవచ్చింది. బుధవారం భోగి పండుగను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బిళ్లను ఉంచారు. నవధాన్యలకు ప్రత్యేక పూజలు చేపటారు. నేడు మకర సంక్రాంతి, రేపు కనుమ కావడంతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరారు. మూడు రోజులు సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

సంక్రాంతి అనగానే సకినాలు, గారెలు, అరిసెలు, లడ్డూలు వంటి పిండి వంటలను ఆస్వాదించాల్సిన పండుగ. అందరిళ్లలో సకినాల ఘుమఘుమలు వెదజల్లుతాయి. ఉమ్మడి కుటుంబాల్లోనైతే పది రోజుల ముందు నుంచే పిండి వంటల సందడి కనిపించింది. ఏ ఇళ్లు తలుపు తట్టినా పిండి వంటల తయారే దర్శణమించ్చింది. నెలల తరడి నిల్వ చేసుకునే స్థాయిలో సిద్ధం చేసుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో ఇళ్ల ముంగిట ముత్యాల ముగ్గుల సొబగులను చూడాల్సిందే. ముగ్గుల నడుమ ఆవుపేడ గొబ్బెమ్మలు, రేగు పళ్లు, నవధాన్యాలు, గరిక పొసలు, పూలను అందంగా అలంకరిస్తారు. ఈ క్రమంలో మార్కెట్‌లో రంగుల దుకాణాలు వెలిశాయి. చిన్నారుల కోసం ఆకర్షణీయమైన పతంగులు తీసుకు వచ్చారు. బస్టాండ్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ బాగా పెరిగి పోయింది. ఐదు రోజుల ముందు నుంచి పాఠశాలలకు సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఇంటికి చేరుకున్నారు. గ్రామంలోని మిత్రులతో కలిసి సందడి చేస్తున్నారు. జిల్లాలోని మార్కెట్‌లో సంక్రాంతి పండుగ రద్దీ నెలకొన్నది. ఆసిఫాబాద్ పట్టణంలో నిత్యావసర వస్తువులతో పాటు వివిధ రకాల వస్తువుల కొనుగోలు కోసం ప్రజలు తరలి రావడంతో మార్కెట్‌లో రద్దీ నెలకొంది. సంక్రాంతి పండగ సందర్భంగా మహిళలు ఇళ్లలో ప్రత్యేక నోములు నోచుకుంటుండ డంతో నోముల వస్తువుల కొనుగోలుతో పాటు సంక్రాంతి పండగకు పిండి వంటలు తయారు చేయడానికి గాను నిత్యావసర కొనుగోలు కోసం పెద్ద సంఖ్యలో గ్రామాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. సంక్రాంతి పండగ సందర్భంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసేందుకు యువతులు, మహిళలు రంగుల కొనుగోలులో బిజీబిజీగా గడపారు. ఆసిఫాబాద్ మండలంతో పాటు వాంకిడి, కెరమెరి, తిర్యాణి, రెబ్బెన మండలాల నుంచి నిత్యావసర సరుకులను కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో జిల్లా కేంద్రానికి తరలి వచ్చారు. దీంతో మార్కెట్ కిక్కిరిసి పోయింది. పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను కొనుగోలు చేపట్టడంతో బట్టల దుకాణాలు బిజీగా కనిపించాయి. పండుగ సందర్భంగా దూరప్రాంతాల నుంచిస్వగ్రా మాలకు ప్రజలు తరలి వస్తుండడంతో పాటు ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్తుండడంతో బస్సులన్ని రద్దీగా కనిపి స్తున్నాయి. ఆర్టీసీ అదికారులు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు.



## శబరిలో మకర జ్యోతిని దర్శించుకున్న భక్తులు

**న్యూస్ డెస్క్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శనమిచ్చింది. పోన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. ఈ సందర్భంగా హరిహరక్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈశాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకు వచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామి వారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శబరిమలకు తరలివచ్చారు.

## నాటుకోళ్ల శాంపిల్లను సేకరించిన అధికారులు

**బెల్లంపల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం వీరాపూర్‌లో ఓ నాటు కోళ్ల ఫారంలో1800 నాటు కోళ్ళు మృతి చెందిన విషయం తెలిసిందే.. సోండ్ల చంద్రు అనే రైతు స్వయం ఉపాధి కోసం ఇటీవలనే కోళ్ల ఫామ్ ఏర్పాటు చేశాడు. అంతచిక్కని వ్యాధితో రెండు రోజుల వ్యవధిలోనే 1800 కోళ్ళు మృతి చెందాయి. బుధవారం మృతి చెందిన కోళ్లను భీమిని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ సర్జన్ దొబ్బల కిరణ్, సిబ్బంది పరిశీలించారు. అంతు చిక్కని వ్యాధితోనే ఈ కోళ్లు మృతి చెందాయని భావించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు కోసం కోళ్ల నుంచి ఐదు శాంపిల్లను సేకరించి ఆదిలాబాద్ పశుసంవర్ధక శాఖ ల్యాబ్‌కు పంపారు. నాటు కోళ్ల మృతి వల్ల రూ.10 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిజరిగిందని కోళ్ల ఫామ్ రైతు చంద్రు తెలిపారు.



మూడు నెలల క్రితం చంద్రు స్వయం ఉపాధి కోసం గ్రామంలో స్వంత ఖర్చులతో నాటుకోళ్ల ను పెంచుతున్నాడు. రెండు రోజుల వ్యవధిలోనే 18 వందల కోళ్లు మృతి చెందాయి.



## మంత్రి జూపల్లికి స్వాగతం పలికిన కలెక్టర్

**నిర్మల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి బుధవారం నిర్మల్‌లో ఘన స్వాగతం లభించింది. ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న వీరికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బుజ్జి పటేల్ మాజీ మంత్రి ఇంద్రకన్ రెడ్డి కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాచారి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరిరావు గ్రంథలయ చైర్మన్ అర్జుమాత్ తదితరులు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి పూల మొక్కను బహుకరించారు అనంతరం గెస్ట్ హౌస్‌లో నిర్మల్ అదిలాబాద్ జిల్లా చెందిన కాంగ్రెస్ నేతలు మున్సిపల్‌లో ఎన్నికల్లో పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు జిల్లా పర్యటనపై చర్చించారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## గౌతం వాగ్మేర్‌కు ఘన నివాళులు

**వాంకిడి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**



మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలనే ఉద్యమంలో ఆత్మదహనం చేసుకున్న దళిత పాంథర్ నాయకుడు గౌతం వాగ్మేర్‌కు బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధ విహార్‌లో ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, రామబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పంచశీలాలను ఆలపించి మౌనం పాటించారు. గౌతం వాగ్మేర్ చేసిన త్యాగం ఫలితంగానే మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం సాధ్యమైందని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన పోరాటం దళిత ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమన్నారు.

## 17 నుంచి పలు రైళ్లు రద్దు

**ముథోల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

బాసర రైల్వే స్టేషన్ నుంచి నవీపేట్ మధ్య జరుగుతున్న డబ్లింగ్ పనుల కారణంగా పలు రైళ్ల రాకపోకలను 17 వ తేదీ నుంచి 23 వరకు రద్దు చేశారు. కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు డివై దిలీప్ కుమార్ బుధవారం తెలిపారు. 11409/11410, 11413/11414, 17687/17688 రైళ్లు పాక్షికంగా రద్దు అయ్యాయని పేర్కొన్నారు. ప్రయాణికులు గమనించాలని కోరారు.



## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి



**దండేపల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానానికి సీఐ రమణమూర్తి, ఎస్సై తహసినుద్దీన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో యువతులు ముగ్గులు వేయడం మరిచిపోయారని పేర్కొన్నారు. శివ గణేష్ యూత్ సభ్యులు మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముస్తఫా, శివ గణేష్ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గం శేఖర్, దుర్గం



రవీందర్, న్యాయ నిర్ణేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# వలపు వల.. దంపతుల ఎర

**మంచిర్యాల, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాకు చెందిన దంపతులు ఇంస్టాగ్రామ్, హనీట్రాప్‌కు పాల్పడి, సుమారు 100 మందికి వలవేసి, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఓ బాధితుడి నుంచి రూ.14 లక్షలు వసూలు చేసి, మరో రూ.5 లక్షల కోసం వేధిస్తుండగా వారిని అరెస్టు చేశారు. ఈ ఘటన కరీంనగర్ ఆరేపల్లిలో జరిగింది. వీరిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కరీంనగర్ రూరల్ పోలీసులు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు సంవత్సరాల నుండి కరీంనగర్ పట్టణ పరిధిలోని ఆరేపల్లిలో గల శ్రీ సాయి అపార్ట్మెంట్‌లో భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఇంస్టాగ్రామ్‌లో తమ వలపు ఫొటోలను పోస్ట్ చేసి సుమారు వంద మందికి పైగా ఎరా వేసినట్టు సీఐ తెలిపారు. ఇందులో బడా వ్యాపారస్తులు, యువకులు ఆమె బాధితులుగా మారారు అని తెలిపారు. ఆమె వలలో పడ్డవారికి తమ అపార్ట్మెంట్‌లోని రమ్మని మాయ మార్చించి ఆ తరువాత వారు నగ్నంగా ఉన్న ఫోటోలను చిత్రీకరించి డబ్బులు ఇవ్వకపోతే వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని వారు బెదిరించేవారని సీఐ తెలిపారు. ఇది ఇలా ఉండగా కరీంనగర్‌కు చెందిన ఒక వ్యక్తి సంవత్సరం క్రితం నుండి ఆమె భర్తతో స్నేహం చేస్తూ వారి భార్యతో చనువుగా ఉండేవాడు. అతడి వద్ద నుండి కూడా డబ్బు భారీగా ఇవ్వాలని డిమాండ్ చేసేవారు.

**సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరింపులు..**

అంతేకాకుండా పెద్ద మొత్తంలో లక్షల్లో డబ్బులు ఇవ్వాలని లేదంటే సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేస్తామని బాధితున్ని చంపుతామని బెదిరింపులకు పాల్పడ్డారు అని సీఐ తెలిపారు. బాధితుడు మంగళవారం కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐలు లక్ష్మా రెడ్డి, నరేష్ వారి బృదంతో కలసి రెండు బృందాలుగా ఏర్పడి గాలిపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం కరీంనగర్‌లోని టేస్టీ దాబా వద్ద ఆగి ఫోన్ మాట్లాడుతుండగా.. అనుమాస్పదంగా కనిపించగా వారిని పట్టుకొని విచారించగా.. వారు జరిగిన విషయం మొత్తం చెప్పి నేరంను ఒప్పుకొని వారు కొన్న కారుతో పాటు మొబైల్ ఫోన్‌లో తీసిన నగ్న వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందుతులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించగా వారిని 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. త్వరితగతిన కేసు ఛేదించడంతో సీఐ నిరంజన్ రెడ్డిని, ఎస్సైలు లక్ష్మా రెడ్డిని నరేష్ బృందాన్ని ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.

బ్లాక్ మెయిల్ చేస్తున్న మంచిర్యాల జిల్లాకు చెందిన దంపతులు అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు





## గ్రామాభివృద్ధిలో
# సర్పంచులే కీలకం

**కుభీర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకమని ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిడిఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ అన్నారు. బైంసా డివిజన్ కేంద్రంలో బుధవారం ఆరే మరాఠా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచే వరకే పార్టీలు గెలిచిన తర్వాత పార్టీ భేదాలను విస్మరించి, అందరినీ కలుపుకొని ముం దుకు వెళ్లి అందరి మన్ననలు పొందినప్పుడే సర్పంచులకు మంచి పేరు వస్తుందని సూచించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అమెవా అధ్యక్షులు ఎల్ ప్రదీప్ పాటిల్, ప్రధాన కార్యదర్శి కే.బాబురావు పాటిల్ మీడియా ప్రతినిధి జాదవ్ శ్రీకాంత్ పాటిల్, బైంసా ఆరె మరాఠా సంఘం గౌరవ అధ్యక్షులు జాధవ్ పుండలిక్ రావు పాటిల్, అమేవా సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల
# వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యల పరిష్కారాని ఎర్రజెండా ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సీపీఐ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోరజ్ మండల కేంద్రంతో పాటు మండగాడ, కామాయి, పెంటలవాడ, లేఖర్ వాడ, సవాపూర్, బాలాపూర్, నీలారా, తర్ణం లో సీపీఐ పార్టీ 100 సంవత్సర శతాబ్ది ఉత్సవాలు వాల్ పోస్టర్ల బుధవారం నాయకులు విడుదల చేశారు. గ్రామ గ్రామాన కరపత్రాలు పంపిణీ చేసి, ఖమ్మంలో ఈనెల 18న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కుంటాల రాములు, గడ్డం భూపతి రెడ్డి, మెహబూబ్ ఖాన్, గణేష్, చిన్నయ్య, సుంకరి దాసు, ఇందూరు నర్సింగ్, బన్సీలాల్ సామ సోమన్న పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

## వ్యవసాయ క్షేత్రంలో దాడులు
## ఐదుగురిపై కేసు నమోదు

**భీమిని, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లిడి గ్రామంలో బుధవారం పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పాత మల్లిడిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో ఎస్ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న సంజీవ్, రమేష్, భాస్కర్, విజయ్, కిషన్ రావులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ 1100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణోత్సవం

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి అమ్మవార్ల కల్యాణం జరిగింది. పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కల్యాణ ఘట్టాన్ని వీక్షించారు.కార్యక్రమంలో ఏఎస్పీ సురేందర్ రావు, ఆలయ సిబ్బంది రమణారావు, అన్నమయ్య సంగీత సేవా సమితి అధ్యక్షుడు కొండయ్య చౌదరి, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**కన్నెపల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను మాజీ జెడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయులుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ గ్రామాల నుంచి 40కిపైగా జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ భట్టు శ్రీనివాస్, ఉపసర్పంచులు చెండే సత్యనారాయణ, కాసారపు సుధీర్ గౌడ్, అన్నారపు ప్రశాంత్, మాజీ సర్పంచ్ రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ గడ్డల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో
# సంక్రాంతి ఉత్సవ్




**నిర్మల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మల్ నగరం ఆధ్వర్యంలో గార్డెన్ లో సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్త గంట తిరుమల్ మాట్లాడుతూ .. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుందని, భోగి మంటలలో మనం కాల్చాల్సింది పనికిరాని వస్తువులు కాదు, పనికిరాని ఆలోచనలు, అలవాట్లు, లక్షణాలు అని చెప్పారు. ముఖ్య అతిథి శక్కెర పద్మనాభ గౌడ్ మాట్లాడుతూ ఏ సంస్థ కూడా ప్రారంభం అయి శత జయంతి ఉత్సవాలు జరుపలేదని. కానీ దేశం కోసం, ధర్మం కోసం, సమాజ సేవ కోసం పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ శక్కెర పద్మనాభ గౌడ్ టీఆర్ఎస్ఎంఏ పట్టణ ప్రధాన కార్యదర్శి, జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్, మంచిరాల నాగభూషణ్, అశోక్, కిన్నెర్ల రవి, చుక్క సాయి కృష్ణ, నరేష్, అనిల్, గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి వేడుకల్లో
# బోథ్ ఎమ్మెల్యే దంపతులు

## మహిళలతో కలిసి
## ముగ్గులు వేసిన ఎమ్మెల్యే సతీమణి

**బోథ్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

నేరడిగొండ మండలంలోని రాజుర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పండుగ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మొగ్గుల పోటీలు ముగిశాయి. గ్రామంలోని మహిళలు, యువతులు, చిన్నారులు ఎంతో ఆనందోత్సవాల మధ్య పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే సతీమణి ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గులు పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు మొదటి బహుమతిగా రాథోడ్ శ్రీ ప్రియ, రెండవ బహుమతిగా మధుమిత, మూడవ బహుమతిగా రాధికలకు ఎమ్మెల్యే దంపతులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎల్లప్పుడూ గ్రామమంతా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని, ఎంతో ఉత్సాహంగా యువతులు ముగ్గుల పోటీల్లో హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాదవ్ గణేష్, సర్పంచులు సరోజి, జాదవ్ సునీత రమేష్, సవాయి రాం, జాదవ్ ధన్ రాజ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# వరికొయ్యలు కాల్చితే పర్యావరణానికి హానీ

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి సీజన్ పనులు ప్రారంభమవుతున్న వేళ రైతన్నలు వానాకాలంలో కోసిన వరి పంట పొలాల్లో కొయ్యలను కాల్చి వేస్తున్నారు. వచ్చే సీజన్ కోసం నేలను సిద్ధం చేస్తున్నారు అన్నదాతలు. వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. జిల్లాలో వరి సాగు చేసే మండలాలలో ఎక్కడ చూసినా పంట పొలాల్లో మాడిన మసి కొయ్యలే కనిపిస్తున్నాయి. కొయ్యలను కాల్చడం ద్వారా వెలువడే పొగతో వాతవరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుంది. .పంటలకు అవసరమైన సూక్ష్మపోషకాలు నశిస్తాయి. జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో వరి పంట 56,861 ఎకరాలలో సాగు చేశారు. కొతలు కూడా పూర్తయ్యాయి. పంట కొనుగొళ్ల ప్రక్రియ కొనసాగుతు న్నది. పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను దున్నాలంటే సమయం పడుతుం దని, ఖర్చు అవుతుందని చాలా మంది తగలబెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తె చాలు గంటలో కాలిపోతుందని భావిస్తున్నారు. దీని వల్ల అధికంగా నష్టాలు వచ్చే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను



తగలబెట్టోదని రైతులకు వ్యవసాయధి కారులు సూచిస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్ర యోజనం ఉండదని వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. కాల్చడం ద్వారా విపరితమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. పంట లకు ఉపయో గపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురు గులు, ఖనిజ లవణా లు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. శ్వాస కోస సమస్యలు తలెత్తుతా యి. పర్యా వరణ సమతుల్యం దెబ్బతింటుంది.

### కలియ దున్నడంతో లాభాలు..

వరి కొయ్యలు నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉంది. పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి. తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పెట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బ తినడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచవచ్చు. ఈ పద్ధతి పాటించడం వల్ల నీటి నిల్వ చూసుకునే సామర్థ్యం పెరిగి దిగుబడి అవకాశాలు మెరుగుపడుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**జన్నారం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

రోటిగూడ గ్రామంలో నివాసం ఉంటున్న నాడెం సాయవ్వది కుటుంబం సాయవ్వకు కొడుకులు లేరు ముగ్గురు కుమార్తెలు ఉంటే పెళ్లి చేసి పంపించింది, సాయవ్వ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు వంట చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. సాయవ్వకు గుండె నొప్పి రావడంతో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు, గుండెకు స్టంట్ వేసి ఈ మధ్యలోనే డిశ్చార్జ్ చేశారు. సాయవ్వ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న రోటిగూడ గల్ఫ్ కార్మికులు మేమున్నామంటూ విరాళాలు సేకరించి 38,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తిరుపతి, గోపాల్ మల్లారెడ్డి రమేష్ నరేష్ సతీష్ పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం



**జన్నారం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ సర్పంచ్ నూతి రామయ్య ఉప సర్పంచ్ ఒడ్డెటి వెంకటేష్ చంద్రశేఖర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ జడి తిరుపతి సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్లమెంట్ ఆనందోత్సాహాలతో బుధవారం ముగుసింది ఈ క్రీడల్లో మొదటి రెండవ మూడవ నాలుగవ మహుమతులు కేటాయించారు మొదటి బహుమతి సర్పంచ్ నూతి రామయ్య అందించగా రెండవ బహుమతి ఉప సర్పంచ్ ఒడ్డెటి వెంకటేష్ అందించారు మూడవ బహుమతి చంద్రశేఖర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ఇచ్చారు నలుగోవ బహుమతి జాడి తిరుపతి ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామ యువకుడు తీగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి యువకుడు ఆదర్శంగా నిలవాలని ఎవరిలో ఏ స్కిల్ ఉందొ అది బయట పెట్టాలని దానికి గ్రామ పెద్దలు సహకారంతో ముందుకు వచ్చి సహకరిస్తామన్నారు. క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆర్గనైజేషన్ వెంకటేష్, లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇద్దరిపై హత్యాయత్నం కేసు

**జన్నారం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లింగయ్యపల్లికి చెందిన ఇద్దరిపై బుధవారం హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు. గ్రామానికి చెందిన ఉడుతల చిన్న గంగన్న గొర్రెలను మేపేందుకు గతేడాది డిసంబర్‌లో జన్నారం మండలంలోని కొత్తపుట్టి గూడ గ్రామానికి వెళ్లాడు. అక్కడ ఓరైతు అను మతితో అతని పొలంలో గొర్రెల మందను ఉం చుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి ఈనెల 10న చిన్న గంగన్న వద్దకు వెళ్లి నీవల్లే మా గొర్రెలు మృతి చెందాయని, మానాన్న చనిపోయాడని, తమ్ముడు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నాడని గొడవకు దిగాడు. ఎప్పటికై నా నిన్ను చంపుతానని బెదిరించాడు. ఈనెల 12న సాయంత్రం చిన్న గంగన్న గొర్రెల మందను దొడ్డిలో కట్టేసి గడ్డివాము పక్కన పడుకు న్నాడు. రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆత్రం తిరుపతి, అర్జున్ కరంటుకు వైర్ కనెక్షన్ ఇచ్చి, మిగతా వైర్ కంక కట్టెకు చుట్టి అతనిపై పడేశారు. అప్రమత్తమైన చిన్నగంగన్న తప్పిం చుకున్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి, అర్జున్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గృహజ్యోతి సర్టిఫికెట్ల పంపిణీ



**బేల, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే ప్రతి ఇంటికి నాణ్యమైన ఉచిత కరెంట్ అందించడం జరుగుతోంది. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈ సంతోష్, సర్పంచ్ భాగ్యలక్ష్మితో కలిసి గృహజ్యోతి లబ్ధిదారులకు సర్టిఫికెట్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ముందగా గ్రామ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గృహజ్యోతి లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు బేల గ్రామ పంచాయతీలో మొత్తం 1,920 విద్యుత్ మీటర్లు ఉండగా అందులో రెండు వందల యూనిట్ల లోపు వాడే లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందులో తనకు కూడా గృహజ్యోతి పథకం వర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత విద్యుత్ తో ప్రతి నిరుపేద కుటుంబానికి దాదాపుగా ఐదు వందల నుండి ఎనిమిది వందలు రూపాయలు మిగులుతుందన్నారు. ఈ మిగిలిన డబ్బులను ప్రతి ఒక్కరు పిల్లల చదువు వారి భవిష్యత్ కోసం ఉపయోగించాలని కోరారు.

## ఘనంగా ముగిసిన శివశంకర్ జాతర

**కుభీర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రామనాయక్ తండాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ శంకర్ జాతర నిర్వహించారు. జాతరలో భాగంగా బుధువారం కుస్తీ పోటీలు నిర్వహిచారు. కుభీర్ మండలంతో పాటు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి మల్లాయోధులు భారీగా తరలి వచ్చి కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఢిల్లీకి చెందిన మహిళా కుస్తీ పోటీ, ఒంటి చేతి కుస్తీ పోటీలు ప్రత్యేక ఆకర్షంగా నిల్చయి. ప్రతి ఏడాది అనవయితీ ప్రకారం సంక్రాంతి పర్వదినం రోజు జాతర నిర్వహించి కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తండా వాసులు తెలపరు.ముందుగా సేవాలాల్ జాజదాంబ ఆలయల్లో ప్రత్యేక పూజలు చేసి కుస్తీ పోటీలు ప్రారంభించారు.ఈ పోటీలను ఎస్ఐ కృష్ణ రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించగా గెలుపొందిన మల్ల యోధులకు కమిటీ సభ్యులు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చవాన్ వందన బాయి, బిక్కు లాల్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్ కుభీర్, సర్పంచ్ కందురు సాయినాథ్, అశోక్ చవాన్ గ్రామస్తులు పాల్గొన్నారు.





## లక్ష్మీనారాయణ దేవాలయ అర్చకుడికి సన్మానం

**లోకేశ్వరం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

బాగాపూర్ శివారులో గల నారాయణ గుట్టగా పిలిచే లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అర్చకుడిగా గత 15 సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తూ సేవ చేస్తున్నందుకు గాను, పెరంబుదూర్ నరసింహస్వామిని లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు భోగి, సంక్రాంతి పండగ పర్వదినాన ఆలయ అర్చకుడు నరసింహస్వామిని శాల్వాతో సన్మానించి అభినందించడం జరిగింది, ఇలాగే మీ సేవలు కొనసాగించాలని కోరడం జరిగింది. మార్చి 2న జరిగే లక్ష్మీనారాయణ కళ్యాణం కొరకు లక్కీ డ్రా బుక్కులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ లక్కీ డ్రా ద్వారా వచ్చే డబ్బులను స్వామివారి కళ్యాణానికి అన్నదానానికి వినియోగించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బాగాపూర్ సర్పంచ్,ఆలయ కమిటీ సభ్యులు బాగాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎండీ అలీం తెలిపిన వివరాల మేరకు లాండసాంగ్వి గ్రామానికి చెందిన క్రాంతికుమార్ (28) ఆదిలాబాద్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంకులో పని చేస్తు న్నాడు. మద్యానికి బానిస కావడంతో తండ్రి సుభాష్ మందలించాడు. దీంతో మనస్తాపానికి గురై సాత్నాల వాగు వద్ద గల పంప్ హౌజ్ సమీపంలో పురుగుల మందు తాగాడు. ఆటు గా వెళ్తున్న వారు గమనించి కుటుంబ సభ్యు లకు సమాచారం అందించారు. ఆటోలో రిమ్స్కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పండుగ పూట ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గత 30 ఏళ్లుగా స్లాటర్ హౌస్ తొలగింపు కోసం గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, మున్సిపల్ చైర్మన్‌లను స్థానిక ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే ను గెలిపించినందుకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ పట్టణ ప్రజలు గత కొన్నేళ్లుగా స్లాటర్ హౌస్ దుర్వాసన తో ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారానికి బుధవారం స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గరుండి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర మాట్లాడుతూ... బీజేపీకి ఓటేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, మంచి జరుగుతోందని చెప్పడానికి ఆదిలాబాద్‌లో పలు ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ ప్రజలు ఎదురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్, అండర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టణంలో తోపుడు బండ్ల తొలగింపుతో పాటు కచ్ కంటి గ్రామానికి కి వెళ్లే దారిలో ఉన్న స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమస్యకు పరిష్కార మార్గం చూపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.




## గ్రామాభివృద్ధిలో
# సర్పంచులే కీలకం
## డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్

**లోకేశ్వరం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకమని ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిడిఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ అన్నారు. బైంసా డివిజన్ కేంద్రంలో బుధవారం ఆరే మరాఠా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టు కొమ్మలన్నారు. ఇటువంటి పల్లెలు ప్రగతి పతంలో ముందుకు వెళ్ళినప్పుడే దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశ నిర్మాణంలో ఇటువంటి పల్లెల పాత్ర మహెూన్నతమైనదని అన్నారు. ఇటువంటి పల్లెలకు సర్పంచులు అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. గెలిచే వరకే పార్టీలు. గెలిచిన తర్వాత పార్టీ భేదాలను విస్మరించి, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లి అందరి మన్ననలు పొందినప్పుడే సర్పంచులకు మంచి పేరు వస్తుందని సూచించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అమెవా అధ్యక్షులు ఎల్ ప్రదీప్ పాటిల్, ప్రధాన కార్యదర్శి కే. బాబురావు పాటిల్ మీడియా ప్రతినిధి జాదవ్ శ్రీకాంత్ పాటిల్, అమేవా సభ్యులు నర్వాడే వసంతరావు పాటిల్, సిందే హనుమంతరావు పాటిల్, గంగాధర్ పాటిల్, లక్ష్మికాంత్ పాటిల్, బోస్లే బాలాజీ పాటిల్, ఓలా సదాశివ్ పాటిల్, బైంసా ఆరె మరాఠా సంఘం గౌరవ అధ్యక్షులు పుండలిక్ రావు పాటిల్, ఆమెవా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదారంగనాథుల కల్యాణం

## భక్తులతో కిటకిటలాడిన పొన్కల్ ఆలయం

**మామడ, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మామడ మండలంలోని పొన్కల్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీగోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలో వరుడి తరపున పొన్కల్ గ్రామస్తులు, వధువు తరపున పోతారం, అనంతపేట గ్రామస్తులు వ్యవహరించి ఎదురుకోళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. భోగి రోజున కళ్యాణాన్ని తిలకించడం వల్ల అవివాహితులకు కల్యాణ యోగం కలుగుతుందని అర్చకులు రామచంద్రాచారి, వెంకటరమణచార్యులు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ, వీడీసీ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



# కష్టాలు తీర్చాలని ఖాళీ బిందెలతో గిరిజనుల నిరసన



**నార్నూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గ్రామంలో తాగునీటి కష్టాలు తీర్చాలని కోరుతూ నార్నూర్ మండలం బేతాల్ గూడ, సోనాపూర్ గిరిజనులు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. గ్రామంలో 140 కుటుంబాలుండగా 7 వందల మంది జనాభా నివాసం ఉంటుందని గ్రామస్థులు వివరించారు. తాగు నీటి కోసం మిషన్ భగీరథ ద్వారా రెండు నీటి ట్యాంకులు, ఇంటింటా పైపులు, ట్యాపులు ఏర్పాటు చేసినా నేటికీ మిషన్ భాగీరథ నీరు అందకపోవడం విచారకరమని అన్నారు. బేతాల్ గూడలో ఒక చేతిపంపు, సోనాపూర్‌లో ఒక్క చేతి పంపు ఉంది. నీళ్ల కోసం ఈ చేతి పంపుల వద్ద స్థానికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. 40 ఏళ్ల క్రితం తాగునీటి కోసం వ్యవసాయ బావి నుంచి ఉన్న పైప్ లైన్‌కు మరమ్మతులు చేయడానికి పంచాయతీ వద్ద నిధులు లేకపోవడం ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. నీటి కష్టాలు తట్టుకోలేక బుధవారం గిరిజనులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ జాదవ్ పరమేశ్వర్ అక్కడికి చేరుకుని స్థానికులను సముదాయించారు. నీటి సమస్యని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.



# ఊరు వాడలో భోగి సంబరాలు

**లోకేశ్వరం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి పండుగ సంబరాలను లోకేశ్వరం మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భోగి సందడితో ఊరువాడ కళకళలాడింది. భోగి పండుగను పురస్కరించుకొని మహిళలు ఇళ్ళ ముందు వివిధ రకాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి ప్రత్యేక వినూత్నంగా ముగ్గులు అలంకరించడం విశేషంగా ఆకట్టుకుంది. భోగి పండుగను పురస్కరించుకొని వివిధ దేవాలయాలు భక్తులతో సందడి నెలకొనగా, వేకువ జామున పాత వస్తువులు భోగిమంటల్లో వేసి ఆడిపాడుతూ ఈ ఏడాది అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు. ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే భోగి వేడుకల్లో భాగంగా పల్లెల్లో సంక్రాంతి శోభ ఉట్టి పడినట్లు కళకళలాడుతుంది. వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ప్రజలు సంక్రాంతి పండగకు సొంత ఊర్లకు చేరుకోవడంతో సంక్రాంతి వేడుకలు వైభవంగా జరుపుకుంటున్నారు. లోగిళ్ళ ముందు మహిళలు వివిధ రకాల రంగులతో రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు చిన్నారుల గాలి పతంగులు ఎగరవేస్తూ వేడుకలు వేడుకగా జరుపుకుంటున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**జన్నారం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ఎస్ఐ గొల్లపల్లి అనుష ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం పక్కన నిర్వహించిన సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ గోవింద్ కానిస్టేబుల్ శ్రీనివాస్ జన్నారం పోలీసులు మాట్లాడుతూ ఈ చాలన్‌తో వాట్సాప్ గ్రూపులలో వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని అపరిచిత లింక్‌లు ఓపెన్ చేయకూడదని ప్రజలకు వివరించారు యువత గంజాయికి దూరంగా ఉండాలని అన్నారు ఎవరైనా గంజాయి విక్రాయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, బండి పేపర్లు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనం నడపకూడదని పోలీసులు తెలిపారు.



# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**జైనూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరోమాటతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై విసిగి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కాలేజీగూడాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఉపసర్పంచులతో పాటు మరో 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రావుజీగూడ ఉప సర్పంచ్ పెందూర్ గంగామణి, పవర్ గూడా ఉపసర్పంచ్ కరాడ్ లక్ష్మింభాయి, వార్డు మెంబర్లు, నసు, ఇసాక్, జమీర్, దినేష్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మరుస్కోల సరస్వతి, మాజీ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, మాజీ సహకార సంఘం చైర్మన్ హన్ను పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల, సర్పంచులు ప్రకాష్, మాడవి కౌసల్య, మాజీ సర్పంచ్ మాడవి, మాజీ ఎంపీటీసీ కుమ్ర భగవంత్ రావు పాల్గొన్నారు.



# సంతోషాల కాంతి..
# సంబురాల సంక్రాంతి

- ఘనంగా భోగి
- నేడు సంక్రాంతి
- రేపు కనుమ



సంక్రాంతి లేదా సంక్రమణం అంటే చేరుట అని అర్థం. మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి. సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని సంక్రాంతి పండుగగా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. ఇక్కడి నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభం. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన మొదలు తరువాత సింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు. ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజు చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కూరగాయాలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలైనవి దానం చేస్తారు. గోదానం చేస్తే స్వర్గ వాసం కలుగుతుందని విశ్వసిస్తారు.



## కనుమ



మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి కనుమ పండుగ జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ రోజు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు.

కనుమ రోజు మాంసాహారం తినడం తెలుగు రాష్ట్రాల్లో ఆనవాయితీ గా వస్తుంది. మాంసాహారులు కాని వారు, గారెలతో (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి కనుక దానిని శాకా హార మాంసంగా పరిగణించి కాబోలు) సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం గమనించవచ్చు.

## భోగి

సాధారణంగా జనవరి 14న జరుపుతారు. ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. సంవత్సరంలో ఆ కాలంలో ఉండే చలి పారదోలడానికే కాక ఇంకో సందర్భంగా కూడా జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లూ, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంబించటానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు.

సాయంత్రం పూట చాలా ఇళ్ళలో మహిళలు, చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు. ఇంకొంత మంది భోగి పళ్ల పేరంటం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు, బంధువులు కలుసుకుని రేగిపళ్ళు, శనగలు,పూలు, చెరుకుగడలు, కొన్ని నాణాలను కొత్త దుస్తులు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చినవారికి తాంబూలాలతో పాటు దుస్తులు, పసుపు, కుంకుమలు ఇవ్వడం ఆనవాయితి.



## సంక్రాంతి

రెండవ రోజయిన సంక్రాంతి రోజున పాలు పొంగించి, మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్లలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు, చక్కినాలు, పాల తాలుకలు, సేమియా పాయసం, పరవాన్నం, పులిహోర, గారెలు మొదలయిన వంటకాలు చేసి, కొత్తదుస్తులు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. ఈ రోజున పిత్రు దేవతలకు తర్పణాలు వదులుతారు. ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి. కాని మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వక పోయినా, ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృతర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో ఇంకో సుందర దృశ్యం. గంగిరెద్దులను ఆడించడం. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ల మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్లు సందడి చేస్తారు. కొత్త ధాన్యం వచ్చిన సంతోషంతో కొందరు వారికి ధాన్యం కూడాఇస్తారు. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమంటుంటే చిందులు తొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.. అతడి కీర్తనలు వినసొంపుగా ఉంటాయి.





# రామ్ చరణ్ రియల్ స్టార్

టాలీవుడ్‌లో తనదైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేస్తున్న యాక్టర్స్‌లో అజయ్ ఘోష్ ఒకరు. ఆయన తన విలక్షణ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. విలన్ క్యారెక్టర్‌లో తనకంటూ ఓ మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. అలా అతను 'రంగస్థలం', 'పుష్ప' సినిమాల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించి అలరించారు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నాడు.ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అజయ్ ఘోష్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఆయన మాట్లాడుతూ.. 'చరణ్ చాలా మంచి వ్యక్తి .. చిన్నా పెద్దా అని తేడా లేదు అందరిని పలకరిస్తుంటారు. పెద్ద హీరో, చిరంజీవి కొడుకు అనే ఫీలింగ్స్ లాంటివి ఏమీ ఉండవు.. చాలా ఒదిగి ఉంటాడు. ఒక ఫైట్ సీన్‌లో నా కాలుకు దెబ్బ తగిలింది.చరణ్ వెంటనే పరిగెత్తుకుంటూ వచ్చి ఏమైందండీ అంటూ అడిగి నా కాలికి ప్యాడ్స్ పెట్టి వెంటనే అపోలోకి ఫోన్ చేసి నన్ను పంపించారు. మొత్తం స్కాన్ చేశారు. నెలన్నర బెడ్ రెస్ట్ ఇచ్చారు. అయినా నా గురించి రోజు అడిగి తెలుసుకునేవారు' అని చెప్పకొచ్చారు. ప్రస్తుతం అజయ్ ఘోష్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నిజమైన బలం మళ్లీ లేచి నిలబడడమే



సినీ నటుడు శివాజీ మహిళల వస్త్రధారణపై చేసిన కామెంట్లు వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నటి అనసూయ భరద్వాజ్, సింగర్ చిన్మయి లాంటి వాళ్లు శివాజీపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో, అనసూయ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. తాను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నానని అనసూయ తెలిపారు. "నేను బాగానే ఉన్నాను. అనవసర ఆందోళనలు వద్దు. ఒక మహిళగా నా అభిప్రాయం, స్వేచ్ఛ వ్యక్తపరచినందుకే ఇలాంటి కఠిన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కానీ ఇలాంటి అనుభవాల నుంచే మరింత బలం పొందుతున్నా. నా వెనుక నిలిచిన ధైర్యవంతమైన మహిళల మద్దతు నాకు గొప్ప శక్తి. మనమందరం మనుషులమే. భావోద్వేగాలు, బలహీన క్షణాలు సహజం. సిగ్గుపడను. నిజమైన బలం ఏమిటంటే... కష్టాలు వచ్చినా మళ్లీ లేచి నిలబడటమే. క్లిక్‌బైట్‌లు, ఊహాగానాలకు దూరంగా ఉండండి. న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. నా తరపున నిలబడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి క్లిష్ట సమయంలో లభించే గౌరవం, తోడ్పాటు నా గొప్ప ఆస్తి. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు" అని ఇన్స్టాలో పేర్కొన్నారు.

# రోజుకు 12గంటలే చేస్తా



నటి రాధికా ఆప్టే అందాల ఆరబోతకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిపోయి, దేశవ్యాప్తంగా భారీ గుర్తింపు తెచ్చుకుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, మలయాళం వంటి పలు భాషల్లో నటిస్తూ దూసుకుపోతుంది. నటన, గ్లామర్ రెండింటిలోనూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సంపాదించుకున్న రాధికా.. ఇప్పుడు తల్లి అయినప్పటికీ కెరీర్‌లో ఏమాత్రం బ్రేక్ తీసుకోకుండా ముందుకు సాగుతోంది. ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ వరుస ప్రాజెక్ట్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఇటీవల విడుదలైన 'సాలీ మోహబత్' చిత్రంతో మరోసారి ప్రేక్షకులను అలరించిన రాధికా.. తన పర్ఫార్మెన్స్‌కు మంచి ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఆమె కెరీర్ పూర్తిగా పీక్ ఫేజ్‌లో కొనసాగుతోందని చెప్పాలి. ఇక సినిమాలతో పాటు పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ, తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది.తాజాగా, ఇంటర్వ్యూలో మాట్లాడిన రాధికా ఆప్టే.. పని గంటల విషయంలో తాను కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 'వారం రోజులపాటు నా బిడ్డను చూడకుండా ఉండడం నాకు అస్సలు సాధ్యం కావడం లేదు. అందుకే నా పని వేళల విషయంలో హద్దులు పెట్టుకున్నాను' అని అందరినీ ఆశ్చర్యపరిచింది. 'షూటింగ్ గంటలను మార్చాల్సిన అవసరం చాలా ఉందని నటి రాధికా ఆప్టే స్పష్టం చేసింది. వారం రోజుల పాటు తన బిడ్డను చూడకుండా ఉండాలని ఆశించడం అన్యాయమని, అందుకే సుదీర్ఘమైన షిఫ్టులకు తాను ఒప్పుకోనని చెప్పింది. ఈ నిర్ణయం కోసం ఎన్నో వాదనలు, గొడవలు కూడా ఎదురయ్యాయని తెలిపింది.నానీలను సెట్‌కు తీసుకురావడం పరిష్కారం కాదని, మాతృత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం తనకు ముఖ్యమని వెల్లడించింది.ఇకపై సినిమాలు సైన్ చేసేటప్పుడు కొన్ని కఠినమైన నిబంధనలు పెట్టాలని రాధికా నిర్ణయించకున్నట్లు పేర్కొంది. రోజుకు గరిష్టంగా 12 గంటల షిఫ్ట్ మాత్రమే, అందులో ప్రయాణం, మేకప్, హెయిర్, షూటింగ్ అన్నీ కలిపే ఉండాలని చెప్పింది. ప్రయాణానికి రెండు గంటలు పడితే దానిని కూడా పని గంటలుగా పరిగణించాలని, వీలైనంత వరకు వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాలని, తప్పనిసరిగా వారపు సెలవు ఉండాలని స్పష్టం చేసింది. చిన్న సినిమాల విషయంలో మాత్రమే కొన్ని మినహాయింపులు ఇస్తానని తెలిపింది.

# అమ్మ, అక్క నాకొద్దు



ఇకపై భార్య, తల్లి వంటి పాత్రలు చేయనని నటి మీనాక్షి చౌదరి స్పష్టం చేశారు. కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి పాత్రలు చేస్తే వాటికే పరిమితమయ్యే ప్రమాదం ఉందని స్నేహితులు హెచ్చరించారని ఆమె వెల్లడించారు. ఈ అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "ఇచట వాహనములు నిలుపరాదు" మూవీతో ఇండస్ట్రీకి పరిచయమైన మీనాక్షి చౌదరి అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న 'అనగనగా ఒక రాజు' మూవీలో ఆమె కీలక పాత్రలో కనిపిస్తోంది. మారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం అందించిన ఈ మూవీ ఈ రోజు థియేటర్లలో విడుదలైంది. ఈ సందర్భంగా ఓ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'లక్కీ భాస్కర్' చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు భార్యగా నటించినందుకు మంచి ప్రశంసలు దక్కాయన్నారు. అయితే కెరీర్ ప్రారంభంలోనే భార్య, తల్లి పాత్రలు చేయడం భవిష్యత్తులో ఇమేజ్‌ను పరిమితం చేస్తుందని కొందరు స్నేహితులు హెచ్చరించారని, అలాంటి పాత్రలు చేస్తే అమ్మ, అక్క క్యారెక్టర్లకే అవకాశాలు వస్తాయని వారు చెప్పారని తెలిపింది.అయితే, లక్కీ భాస్కర్ మూవీ కథ నచ్చడంతో తల్లి పాత్రకు ఒప్పుకున్నానని మీనాక్షి తెలిపారు. అయితే, ఇకపై అలాంటి పాత్రలు వస్తే చేయలేనని చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు.




# శర్వా 'భోగి' మంటలు

టాలీవుడ్ హీరో శర్వానంద్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే రామ్ అబ్బరాజు దర్శకత్వంలో 'నారీ నారీ నడుమ మురారి' అనే చిత్రం నేడు రిలీజ్ కాగా.. ప్రజెంట్ శర్వానంద్ సంపత్ నంది డైరెక్షన్‌లో 'భోగి' అనే మూవీలో యాక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ సమర్పిస్తున్నారు.1960 బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో శర్వా నెవర్ బిఫోర్ పాత్రల కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఇందులో అనుపమ పరమేశ్వరన్ , డింపుల్ హయాతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. బీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా త్వరలోనే తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.అయితే నేడు భోగి పండుగ సందర్భంగా ఈ సినిమా నుంచి ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'గతాన్ని బూడిదగా మార్చనివ్వండి మరియు అగ్ని భయంకరమైనదాన్ని ఏర్పరుస్తుంది. టీం భోగి మీ అందరికీ శక్తివంతమైన మరియు సంపన్నమైన భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతుంది' అని రాసుకొస్తూ మంటలతో హ్యాపీ భోగీ అని రాసిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



# హరిలో.. రంగ హరి

**"ధాన్యం పంచే ఇంట.. సిరులుపంట పండుతుంది. అక్షయపాత్రలో వేసేది అక్షయమై మళ్లీ మనకే దక్కుతుంది. హరిలో రంగహరి".. అంటూ పొద్దుగాల్నే హరినామస్మరణతో పల్లెను నిద్రలేపుతూ వచ్చే హరిదాసుకు భక్తితో మనం సమర్పించుకునేది సాక్షాత్తూ ఆ విష్ణుమూర్తి మనచేత ఇప్పించుకునే ముడుపు.. ఇవ్వడంలో ఉన్న సంతోషాన్ని మనకు పంచేందుకు వస్తున్న ఆ విష్ణుదాసునికి స్వాగతం పలుకుదాం..ఆనందాన్ని 'అక్షయం' చేసుకుందాం.**

సంక్రాంతి నెల మొదలుకాగానే ప్రతీ పల్లెను నిద్రలేపే హరినామస్మరణ ఇది. ప్రతీ ఇంటివాకిట సందడి చేసే సంప్రదాయం ఇది. ఆ సంప్రదాయం కొనసాగించే వ్యక్తులు హరిదాసులు. నడుముకు చుట్టుకున్న పసుపు వర్ణపు పట్టువస్త్రాలు, నుదుట నిలువుగా చీల్చిన చిరునామం, చేతులకు పూలదండలు, భుజంమీద చిటివీణ, ఒకచేతిలో చిడతలు, కాళ్లగజ్జెలతో పాటకు లయబద్ధంగా కదిలే అడుగులు.. వీరు తమ రాకతో పండుగకళ తెస్తారు. హరిదాసులకు సేవ చేస్తే హరికి సేవచేసినట్లంటారు. ఎందుకంటే హరిదాసులు శ్రీమహా విష్ణువైన ఆ హరికి దాసులు. అందువల్ల వీరు వస్తే విష్ణుదూతలుగా వచ్చినట్లని భావిస్తారు. సంప్రదాయం రంగనాథస్వామి పాటపాడుతూ ప్రజలకు హరిబోధ చేయడం హరిదాసుల ఆచారం. సంక్రాంతికాలంలో త్యాగరాజ కీర్తనలు, రామదాసు కీర్తనలు.. ఇలా విష్ణుమూర్తి అవతారాలకు సంబంధించినవన్నీ గానంచేస్తారు. అలా పాడే సంప్రదాయం తెలుగునేలల్లో ఆచారంగా వస్తుంది. వీరిని దాసరులు, చాత్తాడ శ్రీవైష్ణవులు అంటారు.

**ఎవరూ కాదనరు :**

హరిదాసులు కేవలం ఈ మాసంలో మాత్రమే వస్తారు. వీరికి ఏ ఇంటివారూ లేదనకుండా భిక్ష వేస్తారు. హరిదాసులు తాము ఇంట్లోంచి వచ్చేలోపు వెళ్లిపో తారనే భయంతో ముందుగానే పాత్రలో బియ్యం, కూరగాయలతో వాకిట నిలబడి అతని రాకకోసం ఎదురుచూ స్తుంటారు. హరిదాసులు ఇంటిముందు న్న ముగ్గులో ఉన్న గొబ్బెమ్మలకు పక్కగా నిలిచి పాట పాడి ప్రదక్షిణ చేస్తూ సంకీర్తన ఆలపిస్తారు. ఈనెలరోజుల్లో ప్రతీఇల్లు హరిదాసుతో బంధం ఏర్పర్చుకుంటుంది. వేషధారణలో విష్ణుదూతలు నెత్తిమీద తలపాగ చుట్టుకుని దానిమీద సహస్ర కమలం ఆకారంలో ఉండే రాగి తో నిర్మి తమైన ఒక పాత్ర ధరిస్తారు. ఆ పాత్రలో భిక్ష వేసేటప్పుడు అందులోని ఖనిజశక్తి మనలోని రాగద్వే షాలను పోగొ డుతుందని ఆధ్యాత్మిక ప్రవచకులు చెబుతుంటారు. వీరు దీన్ని వైష్ణవాలం కారం అంటారు. పూర్వం నారదుడు నారాయణ నారా యణ అంటూ నిరంతరం నారాయణ నామస్మరణం చేసినట్లుగా వీరు కూడా హరిలో రంగహరి అంటూ శ్రీరంగనాథుడ్ని స్మరిస్తారు.

**నామస్మరణ ప్రధానం:**

హరిదాసులు భిక్ష పూర్తయ్యేవరకు పాడినదాన్నే పాడు తుంటారు. అయితే కలియుగంలో నామస్మరణం ప్రధా నం అంటారు. ఈనెలరోజులు సుప్రభాతవేళ చాతా డవై ష్ణవులు, దాసరులు హరినామాన్ని గానంచేస్తూ వా రు తరిస్తారు. ఆ గానం కర్ణపేయంగా వినిపించి మనులను తరింపజేస్తారు. జై.. శ్రీమద్రమారమణ గోవిందో హరి.. పండగల్లో సంక్రాంతి పండగ ప్రత్యేకమైనది. పంటలన్ని చేతికోచ్చాక ముచ్చటగా



మూడు రోజుల పాటు ఈ పండగనను జరుపుకోవడం విశేషం. ఏ పండగనైనా రెండు రోజులె మరి సంక్రాంతి మూడు రోజులు అందుకే యిుది సరదాల, సంబురాల సంక్రాంతి అయ్యింది. చిన్నపెద్ద, పేద, ధనికం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు. మూడు రోజులు మూడు రకాల వంటకాలు ఈ పండగ ప్రత్యేకం. ఒక్కో ప్రాంతంలో ఒక్కోరీతిన పండగను జరుపుకున్న మూడు రోజుల సంబరాలే ఈ పండగ ప్రత్యేకం. భోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజులు సాగే ఈ పండగ పల్లెల్లోగిల్లో ఆనందడోలికలను నింపుతుంది. బతుకుదేరు వు కోసం వలస వెళ్ళిన పల్లెజనం సంక్రాంతి కోసం సొంత ఊళ్లకు తిరిగి రావడంతో పల్లెలన్ని సందడిగా మారాయి. నేడు భోగి, 14న మకర సంక్రాంతి, 15న కనుమ పండుగ జరుపుకుంటారు. సంక్రాంతి సందర్భంగా ప్రతీ ఇంటి ముందు రంగురం గుల ముగ్గులు, గొబ్బెమ్మలను మహిళలు తీర్చిదిద్దు తారు. గంగిరెడ్డులవ ఆటలు, హరిదాసుల కథలు, జంగ మదేవరలతో పల్లెలన్ని పండగ వాతావరణంతో నిండిపో తాయి. ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు. పంటలు చేతికందిన సమయం లో రైతులు, వ్యాపారులు పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఇక్కడ కోడి పందాల జోరు కూడా బాగానే ఉంటుంది. సంక్రాంతిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా జరుపుకుంటారు. ఉగాది, దసర, దీపావళి పండుగను శుభసూశకంగా జరుపుకుంటే ఈ ప్రాంతంలో సంక్రాంతి పండుగను కీడు పండుగగా భావిస్తారు. ఈ పండుగ సమయంలో



వీలైనంత వరకు ఎవరితోను గోడవపడకుండా జాగ్రత్త పడతారు. ఏదైనా చెడు జరిగితే ఇక ఏడాదంతా అదే ప్రభావం ఉంటుందన్న ప్రగాఢ నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో బలంగా ఉంది. కీడు పండుగ కాబట్టి ఈ పండగ కొత్త బట్టలు ధరించడం చేయారు. ఎలాంటి మంచి పనులు ప్రారంభించరు. ఏ పండుగ వచ్చినా నూతన వస్త్రాలు ధరించడం తప్పని సరి అయితే మూడు రోజుల ముచ్చటైన పండుగ, సరదాల సంక్రాంతికి మాత్రం కొత్త బట్టలకు దూరం ఇక్కడ ప్రత్యేకం

కాగా వలస వెళ్లి వచ్చిన వారితో పల్లెల్లో సందడి నెలకొంది. మూడు రోజుల పండగకొచ్చిన వారు వారం రోజుల పాటు ఇక్కడే ఉండి తమ కుటుంబ సభ్యులు, బంధువులతో సంతోషాల మధ్య గడుపుతారు.


**భోగి పండుగ...**

సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగి పండుగ. భోగి సందర్భంగా తెల్లవారుజామున మంటలు వేస్తారు. నువ్వుల కట్టెలకు నిప్పింటించి అందరూ చుట్టూ తిప్పుకుంటారు. ఇక ఈ రోజు వంటకాల్లో ప్రత్యేకం సజ్జరోట్టె సజ్జపిండికి నువ్వులు అంటించి రోట్టెలు చేస్తారు. అన్ని రకాల కూరగాయలు కలిపి చేసిన కూర నువ్వుల రొట్టెలు భోగి పండుగ ప్రత్యేక వంటకంగా చేసి ఆరగిస్తారు.

సంక్రమణము అంటే మారడం. సూర్యడు మకరరాశిలోకి మారడంవల్ల మకర సంక్రాంతి అంటారు. మకర సంక్రాంతి రోజున నువ్వుల, బెల్లం కలిపి పంచుకుంటారు. మకర సంక్రాంతి రోజున పులగం అనే ప్రత్యేక తీపి వంటకం వండుతారు. ఈ వంటకాన్ని పులగం అని పిలుస్తారు. ఇంది ఎంతో రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**కనుమ పండుగ...**

సంక్రాంతి పర్వదినంలో మూడవ రోజు కనుమ పండుగ జరుపుకుంటారు. కనుమకు మాంసహారం ప్రత్యేక వంటకం.కుటుంబ సభ్యులు, బంధు మిత్రులంతా కలిసి విందారగించడం ఆనవాయితి. కాగా ఈ రోజున కోడి పందాలు పల్లెల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. కోడి పందెంలో గెలిచిన కోడి ని తెచ్చి వండుకుంటారు. మొత్తం మీద ముచ్చటైన మూడు రోజుల సంబ రాల సంక్రాంతి అందరి జీవితాల్లో సంబరాలను మిగిల్చాలని ఆశిద్దాం.



## పండగ తర్వాతే!

# మున్సిపల్ రిజర్వేషన్లు

- క్లారిటీ వచ్చే వరకు ఆశావహులకు తప్పని ఎదురుచూపులు
- జనాభా ప్రాతిపదికన కసరత్తు పూర్తి
- ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న నేతలు..

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. అయితే రిజర్వేషన్ల ప్రక్రియ ఎప్పుడు కొలిక్కి వస్తుందా అని ఎదురుచూస్తున్న నేతలకు నిరాశే ఎదురవుతోంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను అధికారులు సంక్రాంతి పండగ తర్వాతే చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే వార్డుల వారీగా జనాభా లెక్కలు, ఓటర్ల జాబితా సిద్ధం చేసిన యంత్రాంగం.. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ కోసం వేచిచూస్తోంది. పండగ ముగిసిన వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి, జనవరి నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ ఇచ్చే దిశగా కసరత్తు జరుగుతోంది. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయా? రావా? అన్న టెన్షన్‌లో ఆశావాహులు ఉండగా, తమ వార్డులు ఎక్కడ చేజారిపోతాయోనన్న భయం సిట్టింగ్‌లో మొదలైంది. మున్సిపాలిటీల రిజర్వేషన్ల ప్రక్రియపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ రిజర్వేషన్ల ఖరారు సంక్రాంతి పండగ తర్వాతే ఉండవచ్చని అధికార వర్గాల సమాచారం. ఇప్పటికే ఓటర్ల జాబితాను సిద్ధం చేసిన అధికారులు, రిజర్వేషన్ల ప్రకటన కోసం ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి ముగిసిన వెంటనే రిజర్వేషన్ల ప్రకటన, ఆ వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**లెక్కలు తేలాయి.. ప్రకటన బాకీ!**

మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా జనాభా గణన, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లను అధికారులు ఇప్పటికే క్రోడీకరించారు. ఉన్నతాధికారుల నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే వీటిని బహిర్గతం చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది. మరోవైపు, రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే అంశంపై అటు ఆశావా హుల్లో, ఇటు ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల్లో చర్చ నడుస్తోంది.

**రిజర్వేషన్ల సెగ..ఎమ్మెల్యేలకు సెగ!**

మున్సిపల్ చైర్మన్ పీఠంతో పాటు, కౌన్సిలర్ స్థానాల రిజర్వేషన్లపై ఆశావాహులు ఆరా తీస్తున్నారు. తమకు అనుకూలమైన రిజర్వేషన్ పడేలా చూసుకోవాలని కొంతమంది నేతలు స్థానిక ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. “అంతా జనాభా ప్రాతిపదికనే జరుగుతుంది.. మా చేతుల్లో ఏమీ లేదు” అని ఎమ్మెల్యేలు చెబుతున్నప్పటికీ, అనుచర వర్గం మాత్రం పైస్థాయిలో చక్రం తిప్పాలని కోరుతున్నారు. తమకు పట్టున్న వార్డుల్లో రిజర్వేషన్ అటు ఇటు అయితే పరిస్థితి ఏంటన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. మొత్తానికి పండగ సంబరాల కంటే.. రిజర్వేషన్‌ల గుబులే నేతల్లో ఎక్కువగా కనిపిస్తోంది.

**ప్రతిపాదిత పోలింగ్ స్టేషన్‌ల జాబితా విడుదల...**

మున్సిపల్ ఎన్నికలకు అడుగులు వేగంగా పడుతున్నాయి. ఎన్నికల్లో భాగంగా అంశాలవారీగా పనులు పూర్తి చేస్తుండగా, ఇప్పటికే వార్డుల పునర్విభజన ముసాయిదా జాబితా విడుదల చేసి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను సైతం ప్రజల ముందు ఉంచారు. ఇందులో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా డ్రాఫ్ట్ జాబితాను అధికారులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శించారు. జాబితాపై అభ్యంతరాలను ఈ నెల 15వ తేదీలోపు స్వీకరిస్తుండగా, సంక్రాతి పండుగ మరుసటి రోజున తుది జాబితాను విడుదల చేయనున్నారు. రాష్ట్ర ఎన్నికల అథరిటీ జారీ చేసిన ఆదేశాల మేరకు అధికారులు తయారు చేసిన పోలింగ్‌స్టేషన్ల వారీగా జాబితాను జిల్లా సహాయ ఎన్నికల అధికారులు, మునిసిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో విడుదల చేశారు. పోలింగ్‌స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియ ముగియగానే, త్వరలో వార్డుల వారీగా రిజర్వేషన్లు ప్రకటించనున్నారు. అనంతరం ఈనెలలోనే మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు అనేకం ఉన్నాయి.

**444 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు...**

జిల్లాలోని మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు ఎన్నికలు జరుగనున్న లక్షెట్టిపేట, చెన్నూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 444 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ముసాయిదా డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని 16 నుంచి 26 చదరపు గజాల వెడల్పు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఓటర్ల ఇంటి నుంచి కనీసం అర కిలోమీటరు నుంచి గరిష్టంగా ఒక కిలోమీటర్ లోపు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాల భవనాలతోపాటు కొన్ని చోట్ల ప్రైవేటు పాఠశాలల భవనాల్లోనూ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో గరిష్టంగా 800 మంది ఓటర్లను కేటాయించారు. మంచిర్యాల కార్పొరేషన్‌లో 1,81,778 మంది ఓటర్లకుగాను 265 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, లక్షెట్టిపేటలో 18,358 మందికి 30 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే చెన్నూర్‌లో 19,903 మంది ఓటర్లకు 36 కేంద్రాలు, క్యాతన్‌పల్లిలో 29,785 మందికి 45 స్టేషన్లు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మొత్తం 44,575 మంది ఓటర్లకు 68 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**రేపు తుది జాబితా విడుదల...**


ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల అభ్యంతరాలను ఈ నెల 15వ తేదీ వరకు స్వీకరించనున్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితాను విడుదల చేయనున్నారు. ఈలోపు ఓటరు ఇంటి నుంచి గరిష్ట దూరం ఒక కిలోమీటర్ కంటే ఎక్కువ ఉన్న పక్షంలో పోలింగ్ స్టేషన్ మార్పు కోరుతూ దగ్గరలోని మరోస్టేషన్‌ను కేటాయించే విధంగా అభ్యంతరం తెలిపే అవకాశం ఉంటుంది. అలాగే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే భవన స్థితిగతులు, వెంటిలేషన్, తదితర సౌకర్యాలపై అభ్యంతరాలను వెలిబుచ్చే వెసులుబాటు ఉంటుంది. నిర్ణీత గడువులోపు వచ్చే అన్ని అభ్యంతరాలను పరిశీలించివాటిని పరిగణ లోనికి తీసుకొని పోలింగ్ కేంద్రాల్లో చేర్పులు, మార్పులు చేస్తూ 16న తుది జాబితాను అధికారులు ప్రదర్శించనున్నారు.

# దూ..దూ.. బసవన్న.. ఏడీ ఎక్కడ..?

మా తల్లిది రాముల బలగం.... గంగి ఎద్దుల లాంటి కొడుకులను కలిగి గౌరమ్మ లాంటి బిడ్డలను కలిగి రామలక్ష్మణుల లాంటి మనుమలను కలిగి సీతమ్మ లాంటి మనుమరాళ్లను కలిగి ఆ తల్లి చల్లంగుండాలంటూ అంటూ సంక్రాంతి పర్వదినంలో ఇంటింటా తిరుగుతూ ఆ ఇంటి వంశం వృక్షం నుంచి నేటి తరం పిల్లల వరకు అందరూ చల్లంగా ఉండాలని కోరుకుంటున్న గంగి ఎద్దులతో జీవనం సాగించే వారికి ఆధారణ తగ్గిపోయింది. దశాబ్దాలు గడుస్తున్న మొన్నటి వరకు పండుగలు... పబ్బాలకు ఇంటి ముందు వాలిపోయి కోటీ దండాలు పెడుతున్నా దూ.. దూ బసవయ్యలతో జీవనం కొనసాగించే గంగి ఎద్దుల కుటుంబాలు కనుమరుగు అవుతున్నాయి. సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు గంగి ఎద్దులతో జీవనం సాగించే కుటుంబాల్లో హడావుడి అంత ఇంత కాదు. గంగి ఎద్దులు అందంగా అలంకరించే వస్తువుల కొనుగోలు నుంచి ఏ ఊరికి ఎవరెవ్వరు విషయంపై ముందుగానే నిర్ణయించుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల సరిహద్దులోనే గుడారాలు వేసుకొని ఉదయమే గంగి ఎద్దులతో ఊళ్లోకి వెళ్లి అందరిని సంతోషపరిచి దొరికిన గ్రాసం డబ్బులతో తిరిగి సాయంత్రం ఇంటి బాట పట్టేవారు.

నాటి ఆధారణ .. నేడు కనిపించదేదీ

సంక్రాంతికి బసవయ్యను పట్టుకొని తిరగడం దయతో వారు పెట్టే దానంతో కుటుంబాన్ని పోషించుకునే గంగెద్దుల కుటుంబాలకు మారుతు న్న పరిస్థితుల వల్ల ఒకింత కష్టాలు తప్పడం లేదు. గతంలో ఆర్థికంగా ఉన్నా వారు లీగలను ఉచితంగా ఇస్తే వాటితోనే జీవనం సాగించే వారు పైగా ధాన్యం సైతం భారీగానే ఇచ్చి ఆధరించే వారు. వ్యవసాయంలో ఎదురవుతున్న కష్టాలు సైతం గంగెద్దులతో జీవనం కష్టతరంగా మారింది.







# భోగభాగ్యాల భోగి

- ఉమ్మడి జిల్లాలో విరజిమ్మిన భోగి వెలుగులు
- చిన్నా పెద్దా కలిసి సందడి
- పండుగ శోభతో కళకళలాడుతున్న లోగిళ్లు

భోగి పండుగ మొదటి రోజు బుధవారం భోగి మంటలు వేసి అభ్యంగన స్నానం చేశారు. దీనిని విధాయక కృత్యం అంటారు.. ఈ స్నానంతో భోగిపీడ వదిలిపోతుందని నమ్మకం. చంటి పిల్లలకు తలంటిపోసి, కొత్తదుస్తులు తొడిగారు. భోగిపళ్లు పోశారు. రేగుపళ్లు, చిల్లర నాణేలు, చెరకు ముక్కలు, బంతి పూలు కలిపి పిల్లల తలమీద నుంచి దిగబారపోశారు. కొన్ని ప్రాంతాల్లో దీనిని బోడికలు పోయడం అంటారు.. దృష్టి దోష పరిహారార్థం క్రతువు. ఇది ఆయుర్ వృద్ధికరం అని నమ్మకం ధనుర్మాసం మొదలైనప్పటి నుంచి అందరూ సంక్రాంతి కోసం ఎదురు చూస్తుంటే పిల్లలు భోగి పండుగకోసమే ఎదురు చూస్తారు.. టపటపా తల మీద పడుతూ, కొత్త దుస్తులను తాకుతూ నేల మీదకు జారే భోగిపళ్ల వేడుకను మనోనేత్రం ముందు ఊహించుకుంటారు. అఅయితే ఇవన్నీ మనుపటి దృశ్యాలు. కాలం మారుతోంది. మారుతోంది ఏమిటీ? చాలా మారిది.. పాశ్చాత్య ప్రభావంతో కొత్త చదువులతోపాటు కొత్త వేడుకలు కూడా అలవాటయ్యాయి.. క్రమంగా మన సంప్రదాయ పండగుగలకు కళ తగ్గుతోంది.. మన పండుగల కళ తగ్గకూడదంటే వాటని పిల్లల చేత ఆచరింప చేయాలి.

## యువతిని వేధించిన ఒకరిపై కేసు

**కన్నెపల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రెబ్బెన గ్రామ పంచాయతీలో ఓ యువతిని వేధించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రావు తెలిపారు. రెబ్బెన గ్రామానికి చెందిన ఓ యువ తికి అదే గ్రామానికి చెందిన వెంకటేష్ రెండు రోజుల క్రితం అసభ్య పదజాలంతో ఫోన్‌లో వాట్సాఫ్ చాటింగ్ చేసి వేధింపులకు గురిచేశాడు. బాధితురాలు మంగళవారం కన్నె పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## శివాలయంలో మళ్లీ చోరీ

**లోకేశ్వరం, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని శివాలయంలో హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టి నగదు ఎత్తుకెళ్లిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి చొరబడి హుండీని మిషన్‌తో కత్తిరించి అందులోని నగదు ఎత్తుకెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. గతంలో రెండు సార్లు ఆలయంలో చోరీ జరిగింది.

## మృత్యువు మాటేసి.. శోకమే మిగిల్చి

**తాండూర్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

నీలాయపల్లి గ్రామ పంచాయ తీలోని ఒడ్డెర కాలనికి చెందిన రాజేశ్, కోమలత దంపతుల కుమారుడు రుద్ర హనితేజ(15) తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. డిసెంబర్ 21న పాఠశాలకు వెళ్లమని తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగాడు. 24 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరికి తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చాడు.

# 'ప్రైవేటు' నిర్లక్ష్యం.. ఖరీదైన ప్రాణాలు..!

- మంచిర్యాల జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రిలో ఇద్దరు మృతి
- వైద్యం వికటించి వ్యక్తి మృతి..
- మరో ఆస్పత్రిలో తల్లి గర్భంలోనే గర్భస్థ శిశువు..
- ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన
- ఇద్దరు వైద్యులపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మందమర్రి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన వద్లూరి శ్రీనివాస్(53) ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాలుకు దెబ్బ తగిలి ఆస్పత్రిలో చేరిన శ్రీనివాస్‌కు గత మూడు నెలలుగా చికిత్స అందిస్తూ విడతల వారీగా కాలివేలు, పాదం, చివరికి పూర్తి కాలును తొలగించారు. ఈ నెల 10న తిరిగి ఆస్పత్రిలో చేరగా బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడని వైద్యులు తెలిపారు. దీంతో వైద్యుడితో బంధువులు వాగ్వాదానికి దిగారు. అయితే శ్రీనివాస్‌కు గుండె సంబంధిత వ్యాధిలేకున్నా నిర్లక్ష్యంగా చికిత్స అందించడం వల్లే శ్రీనివాస్ చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు వైద్యం చేసే బదులు ముందే అత్యాధునిక సదుపాయాలు ఉన్న ఆస్పత్రికి రిఫర్ చేసి ఉంటే ప్రాణాలు దక్కేవని బాధితులు ఆరోపించారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బంధువులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. అయితే ఈ ఘటనపై ఆస్పత్రి యాజమాన్యాన్ని వివరణ కోరగా వారు నిరాకరించారు. ఘటనకు సంబంధించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.





### ప్రైవేటు ఆస్పత్రిలో గర్భస్థ శిశువు మృతి...

**మంచిర్యాల, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

గర్భస్థ శిశువు మృతిచెందిన ఘటన జిల్లా కేంద్రం మంచిర్యాలలో బుధవారం కలకలం రేపింది. బాధితులు ఆందోళనకు దిగడంతో ఇద్దరు వైద్యులపై కేసు నమోదైంది. బాధితుల కథనం ప్రకారం.. నెన్నెల మండలం చిన్నవెంకటాపూర్ గ్రామానికి చెందిన అంబటి వెంకటేష్ భార్య రమ్య పె ళ్లయిన ఐదేళ్లకు గర్భం దాల్చింది. మొదటి నెల నుంచి మంచిర్యాలలోని ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యురాలి సూచనల మేరకు మందులు వాడుతోంది. ఈ నెల14న సాధారణ ప్రసవానికి వైద్యురాలు సమయం ఇచ్చింది. బుధవారం ఇంటి వద్ద నొప్పులు రావడంతో ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యురాలు లేకపోవడంతో ఆమె సూచన మేరకు తన బంధువు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యురాలు పరీక్షించి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని చెప్పారు. గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు పరిశీలించి గర్భంలోనే శిశువు మృతిచెందిందని ఆపరేషన్ చేసి బయటకు తీశారు.

**ఆసుపత్రి ఎదుట ఆందోళన...**

వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే గర్భస్థ శిశువు మృతిచెందిందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. స్థానిక సీఐ ప్రమోద్ రావు జోక్యం చేసుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇద్దరు వైద్యులపై కేసు నమోదు చేశారు.



## వసంత పంచమి వేడుకలకు నిర్మల్ జిల్లా ఎస్పీకి ఆహ్వానం

**ముథోల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

బాసరలో ఈ నెల 23న శుక్రవారం వసంత పంచమి వేడుకలకు పోలీస్ శాఖ పరంగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ వేద పండితులు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసంత పంచమి రోజున పెద్ద సంఖ్యలో బాసర ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు సజావుగా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు. దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణతో పాటు తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.

## ప్రజా ప్రతినిధులకు సన్మానం

**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరావు సూచించారు. బుధవారం బాబాపూర్ సర్పంచ్ రాజన్న, ఉపసర్పంచ్ కిష్టయ్యలను ఆయన శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరిగెల మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, అనంతరం అందరితో కలసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంటయ్య, మల్లేష్, ఇందులాల్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## భీమయ్య దేవాలయాన్ని రోడ్డు సౌకర్యం కల్పించాలి

**వాంకిడి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మండలం ఖిరీడి గ్రామ శివారులోని సమ్మెల భీమయ్య దేవాలయాన్ని సందర్శించిన ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాటి మాసంలో భీమయ్య జాతరను గిరిజనులు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు దేవాలయానికి చేరుకోవడంలో నానా కష్టాలు పడాల్సి వస్తోందన్నారు. అలాగే దేవాలయ పరిసరాల్లో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఎడ్లబండ్లపై నీటిని తరలించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి భీమయ్య జాతరకు వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణంతో పాటు శాశ్వత త్రాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## అశ్విన్ ఏమైనట్లు..?

- నేటికీ దొరకని ఆచూకీ
- 10న నిర్మల్‌లో అదృశ్యం
- బాలుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు
- సోషల్ మీడియాలో సైతం విస్తృత ప్రచారం
- ఎక్కడ ఉన్నా క్షేమంగా చెంతకు చేరాలని తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు, బంధువులు



**నిర్మల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఈనెల 10న అదృశ్యమైన అశ్విన్(3) అనే బాలుడి ఆచూకీ ఇంకా లభించలేదు. ఐదు రోజులు గడిచినప్పటికీ జాడ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. జిల్లాకేంద్రంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన అనిల్-చంద్రిక దంపతులకు మూడేళ్ల అశ్విన్, ఏడాది వయసున్న కూతురు ఉంది. అశ్విన్ గత శనివారం మధ్యాహ్నం ఇంటి దగ్గర నుంచి కనిపించకుండా పోయాడు. ఆ సమయంలో తండ్రి విధులకు వెళ్లగా తల్లి ఇంటి పనుల్లో నిమగ్నమయ్యారు. ఆ తర్వాత గమనించి బాలుడి ఆచూకీ కోసం చుట్టుపక్కల, కుటుంబసభ్యుల వద్ద వెతికినా సమాచారం తెలియలేదు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి తండ్రి స్థానికంగా ఓ కిరాణా దుకాణంలో పనిచేస్తుండగా, తల్లి గృహిణి. వీరిది మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట ప్రాంతం. ఐదు నెలల కిందట ఉపాధి కోసం నిర్మల్ జిల్లాకు వచ్చి భాగ్యనగర్‌లో అద్దెకు ఉంటున్నారు.

**పనిచేయని సీసీ కెమెరాలు..**

బాలుడు అదృశ్యమైన సమయంలో ఆ కాలనీలో ఉదయం నుంచి సాయం త్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటంతో సీసీ కెమెరాలు పనిచేయలేదు. ఇప్పటి వరకు ఆచూకీ తెలియకపోవడంతో బాలుని తల్లిదం డ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. జిల్లా ఎస్పీ జానకీ షర్మిల బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలుడి ఆచూకీ తెలుసుకుంటామని.. భరోసా ఇచ్చారు. పట్టణ సీఐ ఆధ్వర్యంలో ఒక టీంను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. బాలుడు ఎక్కడికి వెళ్లాడు.. ఎవరు తీసుకెళ్లారు...అనే ప్రశ్నలకు సమాధానం దొరకకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాలో బాలుడి ఆచూకీ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఐదు రోజులుగా కుమారుడి ఆచూకీ తెలియక మనోవేదనకు గురవుతున్నామని, పోలీసులు తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## నకిలీ పత్రాలతో మోసం కేసులో మరొకరి అరెస్టు

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

అసైన్డ్ భూమికి నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్లుగా చేసి విక్రయించటానికి యత్నించిన కేసులో దారావత్ ప్రవీణ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు మావల ఇన్స్పెక్టర్ కె. స్వామి తెలిపారు. మావల శివారులోని సర్వే నెంబరు 1818లో అసైన్డ్ భూమికి నకిలీ పత్రాలను ధారావత్ ప్రవీణ్‌తో పాటు దుర్వ నగేష్ సృష్టించారన్నారు. మావలకు చెందిన రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.... ఇదివరకే దుర్వ నాగేషన్‌ను జ్యుడీషియల్ కస్టడీకి తరలించామన్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ధారావత్ ప్రవీణ్‌ను హైదరాబాద్ ప్రాంతంలో అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితుని వద్ద నుంచి ఒక చరవాణి, నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.




## దీక్ష విరమించిన ఆదివాసీలు

**సాత్నాల, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్నారని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధిత ఆదివాసులు చేపట్టిన నిరాహార దీక్షలకు అధికారులు దిగివచ్చారు. సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. ఈ మేరకు బుధవారం సాత్నాల తహసీల్దార్ జాదవ్ రామారావు అధికారుల ఆదేశాల మేరకు దీక్ష శిబిరాన్ని సందర్శించి.. నిమ్మరసం అందజేసి ఆందోళన విరమింపజేయించారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం దుబ్బగూడ గ్రామ పంచాయతీ సాహేజ్ లో 10 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. స్థలం లేని లోటును అదే గ్రామానికి చెందిన ఆత్రం లేతుబాయి ఎకరం భూమిని దానంగా అందజేసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ వరకు రాగా అటవీశాఖ అధికారులు ఇది రిజర్వ్ ఫారెస్ట్ భూమిగా చెప్పి పనులు అడ్డుకున్నారు. దీంతో ఆందోళన వ్యక్తం చేసిన ఆదివాసులు.. డి.ఎఫ్.ఓ కార్యాలయం వద్ద నిరసన తెలపడం తో పాటు.. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలకు పూనుకున్నారు. వీరికి మద్దతుగా సీపీఐ, సీపీఎం పార్టీలతో పాటు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఎట్టకేలకు అధికారులు దిగివచ్చి వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆరు ఇండ్ల నిర్మాణాలకు లైన్ క్లియర్ అవ్వగా మిగతా సమస్యలను చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. ఈ మేరకు ఆదివాసులు దీక్షలు విరమించారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు రాఘవులు, దేవేందర్, అన్నమొల్ల కిరణ్, సచిన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మృతదేహంపై ఆరా?

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

మావల పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్నిరోజుల క్రితం మహిళ అదృశ్యమైనట్లు కేసు నమోదైంది. అయితే ఇటీవల మహారాష్ట్ర ప్రాంతంలో ఓ మహిళ మృతదేహం లభ్యమైనట్లు తెలుస్తోంది. అదృశ్యమైన మహిళ, మహా రాష్ట్ర ప్రాంతంలో లభించిన మృతదేహానికి ఏమైనా సంబంధం ఉందా? అనే దానిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.






# సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు
- కెస్లాపూర్‌లో చెట్లపై గంగాజలం ఝురి భద్రం
- 18న అర్ధరాత్రి నాగోబాకు మహాపూలకు సన్నద్ధం

**నిర్మల్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16న నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా ప్రజల దశాబ్దాల కల, ప్రతిష్టాత్మక సదర్మాట్ బ్యారేజీని ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కలిసి బ్యారేజీ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్ నిర్మాణం, ప్రారంభోత్సవ వేదిక, భద్రతా ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. బ్యారేజీ గేట్ల పనితీరును స్వయంగా పరిశీలించిన మంత్రి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీతో ఈ ప్రాంత రైతాంగ కల సాకారం కాబోతోంది. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో, అత్యంత అట్టహాసంగా నిర్వహించాలి. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా వ్యవసాయరంగానికి ఈ బ్యారేజీ వెన్నెముకగా నిలుస్తుందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కొరటా-చనాఖా బ్యారేజ్ వద్ద ఏర్పాట్లు..**

సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. కొరటా-చనాఖా బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయనున్నారు. ఈ మేరకు బ్యారేజ్‌కు సమీపంలో ఉన్న పంప్ హౌస్ వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యమంత్రి ఉదయం హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో బయలేరుతారు. నేరుగా భోరజ్ మండలం హత్తిఘాట్ వద్దకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు జనసమీకరణ చేస్తున్నారు.



### నాగోబా జాతర సందర్భంగా

## 22న విద్యా సంస్థలకు సెలవు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో నిర్వహించే చారిత్రాత్మక నాగోబా జాతర ప్రజా దర్బార్‌ను పురస్కరించుకుని, 22న (గురువారం) జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివాసీల ఆరాధ్యదైవం, ఆసియాలోనే రెండవ అతిపెద్ద గిరిజన జాతర సందర్భంగా, మెస్రం వంశీయుల విజ్ఞప్తి మేరకు, జాతర విశిష్టతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 22న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు సెలవు ఉంటుందని,ఈ సెలవుకు బదులుగా, 14.03.2026 (మార్చి రెండవ శనివారం) రోజున జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు పని చేయాల్సి ఉంటుందన్నారు.

# మర్రిచెట్లకు చెంతకు మెస్రం వంశీయులు

- ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు
- కెస్లాపూర్‌లో చెట్లపై గంగాజలం ఝురి భద్రం
- 18న అర్ధరాత్రి నాగోబాకు మహాపూలకు సన్నద్ధం



**ఇంద్రవెల్లి, జనవరి 14 (ప్రభాత సమాచారం)**

ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర గా పేరుగాంచిన కేస్లాపూర్ నాగోబా జాతరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఈ జాతర 18న అర్ధ రాత్రి మహా పూజలతో ప్రారంభం కానుంది. అయితే మహా పూజకు అవసరమయ్యే పవిత్ర గంగాజలం సేకరణకు గత 15 రోజుల నుంచే మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. గత నెల 30/12/25 మంగళవారం న మెస్రం ఖటోడ (పూజారి) కోసే రావ్, హన్మంతు, దర్శు, కొత్వాల్ తిరుపతి, దాదేరావ్‌ల ఆధ్వర్యంలో కేస్లాపూర్‌లోని మురాడి వద్ద వారి సాంప్రదాయాల ప్రకారం పూజలు చేసి జన్నారం మండలం లోని పవిత్ర గోదావరి గంగాజలం సేకరణ కోసం హస్తినామడుగుకు బయలు దేరారు. హస్తినమడుగు గంగ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి.. గంగా జలం సేకరించి వివిధ గ్రామ పొలిమేరలో బస చేస్తూ 15 రోజుల సుదీర్ఘ కాలినడకన ప్రయాణంతో బుధవారం ఇంద్రాదేవి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ కటోడ హనుమంతరావు, మెస్రం కోసే రావ్ ,ధర్మ, ల ఆధ్వర్యంలో నవధాన్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారి సంప్రదాయ వాయిద్యాలైన కాలి కొమ్, తుడుం వాయిస్తూ పూజలు చేయడం వారి ఆనవాయితీగా వస్తుంది. ఇంద్రాదేవి ఆలయం వద్ద మహిళలు ప్రత్యేకంగా గారెలు,జొన్న గటక తో నైవేద్యాన్ని సమర్పించారు. సాయంత్రం వేళలో బండెనక బండి కట్టి కేస్లాపూర్ గ్రామ సమీపంలోని మర్రి చెట్ల వద్దకు చేరుకున్నారు. వారిని గ్రామస్థులు స్వాగతం పలికారు. అక్కడ మర్రి చెట్టు వద్ద పూజా అయ్యే వరకు మూడు రోజుల పాటు అక్కడే బస చేస్తారు. జనవరి 15,16,17 తేదీల్లో తూమ్ కార్యక్రమలు (కర్మ కాండలు) నిర్వహించనున్నారు. 18 న పుష్యమాసం అర్ధ రాత్రి నాగోబా కు పవిత్ర గంగా జలంతో అభిషేకం చేసి మహా పూజతో నాగోబా జాతరను ప్రారంభిస్తారు.

